నమస్తే తెలంగాణ
నిజామాబాద్
బుధవారం 29 నవంబర్ 2023



# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# హస్తం వస్తే చస్తం..


పోరాడి తెలంగాణ తెచ్చినోడు

ఉన్న తెలంగాణను ఊడగొట్టినోడు

నీ ఓటు ఎవరికి?


తెలంగాణమా తేల్చుకో

## ఇప్పుడు సుఖం చూస్తున్నం



**తెలంగాణ** రాకముందు పంటలకు నీళ్లు పెట్టేందుకు కరెంట్ కోసం మోటర్ల వద్దే ఎదురు చూసేవాళ్లం. కరెంట్ ఎప్పుడో రావడంతో మోటర్లు లోడ్ ఎత్తుకోవడంతో ఫీజులు పోవడంతో ఉరుకులు పరుగులు పెట్టేవాళ్లం. ఎకరానికి నీళ్లు పెట్టాలంటే దాదాపు మూడు రోజులు కష్టపడితే తడిసేది కాదు. కానీ సీఎం కేసీఆర్ 24గంటలు కరెంటు ఇవ్వడంతో పంటలు పూర్తిగా పారుతున్నయ్. ఆనాడు కష్టాలు చూశాం. ఇప్పుడు సౌలభ్యాన్ని చూస్తున్నం. ఒక రైతుకు ఇంతకన్నా కావాల్సింది ఇంకేమున్నది.

**- ఉస్మాన్‌బేగ్, రైతు, కందకుర్తి, రెంజల్ మండలం**



- కాంగ్రెస్ పాలనలో కరెంటు కటకటతో ఇబ్బందులు పడ్డాం
- మూడు గంటల కరెంటుతో పంటలు ఎండి అప్పుల పాలైనం
- పట్వారీ వ్యవస్థతోనే ఆగమైనం
- రైతులను ముంచిందే కాంగ్రెసోళ్లు..
- కొత్తపాట పాడితే నమ్మేది లేదు
- బీఆర్ఎస్ పాలనలోనే సవ్యంగా కరెంటు
- సీఎం కేసీఆర్‌తోనే రాజులమయ్యామని రైతుల హర్షం

## ఆ చీకటి రోజులు మర్చిపోలేం

**పదేండ్ల క్రితం** కాంగ్రెస్ పాలనలో పడిన కష్టాలు చాలు. సరైన కరెంటు లేక వేసిన పంటలు వేసినట్లే మా కండ్ల ముందే ఎండిపోయాయి. సాగు కోసం చేసిన అప్పులు తీరక చనిపోయిన రైతులు ఇంకా గుర్తుకున్నరు. ఒకరి భూములు మరొకరి పేరుమీద రాసి రైతుల మధ్య చిచ్చురాజేసిన పటేల్, పట్వారీ వ్యవస్థతో ఎదుర్కొన్న ఇబ్బందులనూ మరువలేదు. ఇలా కాంగ్రెసోళ్ల పాలన అన్నింటా అన్నదాతలను ముంచిందే తప్ప.. మేలు చేసే ఒక్క పనైనా లేదు. తెలంగాణ రాకతో సీఎం కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో వ్యవసాయం పండుగైంది. ధరణితో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు వచ్చి భూ వివాదాలు తగ్గాయి. 24గంటల ఉచిత కరెంటుతో బోర్లన్నీ పుల్లుగా పోస్తున్నాయి. రైతుబంధుతో పెట్టుబడి రంది లేకుండా పోయింది. ఇలా ప్రతీది రైతుకు మేలు చేకూర్చే పథకమే. కేసీఆర్ పాలనలో రైతులంతా రాజులయ్యారు. ఎన్నికల నేపథ్యంలో మళ్లీ వచ్చిన కాంగ్రెసోళ్లు.. రైతులను ఆగంజేసే పనులు చేస్తున్నరు. మూడు గంటల కరెంటు, 10హెచ్‌పీ మోటర్లు, ధరణిని తీసేస్తామని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ రైతులను ముంచాలని చూస్తున్నరు. ఇంతటి కుట్ర చేస్తున్న కాంగ్రెసోళ్లను నమ్మితే మళ్లీ సచ్చే పరిస్థితే వస్తుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్తామని స్పష్టం చేస్తున్నారు.



## కంటి నిండ నిద్ర ఉండకుండె..

తెలంగాణ ప్రభుత్వంలోనే సంతోషంగా ఉన్నం. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు అన్నీ..ఇన్నీ కావు. ఏనాడూ కంటినిండ నిద్రపోలేదు. కరెంట్ కోసం రాత్రంతా జాగారం చేసేటోళ్లం. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే బాధలు తీరాయి. 24గంటలు ఫ్రీ కరెంట్ ఇస్తున్నారు. ఎప్పుడంటే అప్పుడు పోయి నీళ్లు పెట్టుకుంటున్నం. ఇప్పుడు కాంగ్రెసోళ్లు 24గంటల కరెంటు ఎందుకు.. మూడు గంటలు చాలని అంటున్నరు. ఎట్ల సరిపోతది. మూడు గంటల కరెంట్‌తో పొలంలోని మొదటి మడికూడా పారదు. ఇంకా 10హెచ్‌పీ మోటర్ కొనాలంటే మా దగ్గర డబ్బులు ఉండొద్దా. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ పాత కథే అవుతది. కాంగ్రెసోళ్లకు వ్యవసాయం గురించి తెల్వదని అర్థమైంది. మాకు 3గంటల కరెంట్ వద్దు. 24గంటల కరెంటే కావాలి.

**- ఎండీ. రియాజుద్దీన్, రైతు, నీలా**



## బీఆర్ఎస్ పాలనలో కరెంట్‌తో ఇబ్బందులు లేవు

**గతంలో** పాలించిన కాంగ్రెస్ నేతలు కరెంట్ సక్రమంగా ఇవ్వక ఇబ్బందులు పడేటోళ్లం. ఇప్పుడు 24గంటల కరెంట్ మంచిగ వస్తున్నది. రాత్రుళ్లు పొలంకాడికి పోవుడు బందైంది. కాంగ్రెసోళ్లు 3గంటల కరెంటిత్తమంటే దేనికి సరిపోతది. ఒక్క దొయ్య కూడా పారదు. ఇప్పటి లెక్కనే 24గంటల కరెంట్ ఉండాలె.

- హైమద్‌ఖాన్, రైతు, సాటాపూర్ గ్రామం, రెంజల్ మండలం

## అప్పుడు వైండింగ్ పని ఎక్కువే ..

కాంగ్రెస్ హయాంలో లోవోల్టేజీ, అరకొర విద్యుత్‌తో మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి మాకు వైండింగ్ పని ఎక్కువగా దొరికేది. ఎప్పుడూ హడావుడిగా ఉండేటోళ్లం. తెలంగాణ వచ్చిన తర్వాత రైతుల బాధలు తప్పాయి. సీఎం కేసీఆర్ హయాంలో ఆ పరిస్థితి పూర్తిగా మారింది. మాకు పనిభారం తగ్గింది. మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు నిరంతరంగా పని చేస్తున్నాయ్. నాణ్యమైన 24గంటల విద్యుత్ సరఫరా అవుతుండడంతో మోటర్లు కాలిపోయే అవకాశం లేదు. మాకు పనిభారం తప్పినప్పటికీ రైతులు సంతోషంగా ఉండడమే మాకు ఆనందం.

- ఎండీ అర్బాస్, మోటర్ వైండింగ్ యజమాని, నీలా గ్రామం, రెంజల్

## మూడు గంటల కరెంట్‌తో రైతులు బాగుపడ్డట్టే..

రెంజల్, నవంబర్ 28: మూడు గంటల కరెంట్ అంటే రైతులు బాగుపడ్డట్టే.. అట్ల కరెంట్ ఇస్తే ఒక్కమడి కూడా తడవదు. గతంలో కాంగ్రెసోళ్లు అట్లనే ఇస్తే ఎండకాలంలో ఒక్క మడికూడా తడిసేదికాదు. సలికాలం వస్తే గజగజ వణుక్కుంటా బావులు, బోర్లకాడ మంటలు పెట్టుకొని పడుకునేది. అబ్బో అప్పుడు ఎన్నో కష్టాలు పడ్డం. కేసీఆర్ ప్రభుత్వం వచ్చినంక నాణ్యమైన 24 గంటలు కరెంట్ ఇవ్వడంతో ఎన్కటి లెక్క ఇబ్బందులు లేవు. మూడు గంటల కరెంట్, 10హెచ్‌పీ మోటర్లు అంటున్న కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దు. కష్టసుఖాల్లో మన ఇంటి మనిషి లెక్కతోడు ఉంటున్న కేసీఆర్‌కే మద్దతు ఇవ్వాలె.

**- తగ్గెల్లి దత్తుపటేల్, రైతు, తాడ్‌బిలోలి, రెంజల్**





## 24గంటల కరెంటే ముద్దు ..

**రేవంత్‌రెడ్డి** అన్నట్లు మూడు గంటల కరెంటుకు ఒక్క మడి అయినా తడుస్తుందా. ఈ విషయం ఆయనకు తెలుసా. నాకున్న వ్యవసాయ భూమిలో సాగు చేస్తున్నా. తెలంగాణ సర్కారు అందిస్తున్న 24గంటల విద్యుత్‌తో నాణ్యమైన పంటలు పండించుకుంటున్నం. కాంగ్రెసోళ్ల మాటలతో మళ్లీ పాత రోజులు వస్తాయంటేనే భయం వేస్తుంది. గతంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో.. పోతుందో తెలియని పరిస్థితి. కానీ.. నేడు ఆ పరిస్థితులు లేవు. రైతుకు 24గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తే 5హెచ్‌పీ మోటర్లతో పంటలు పండించుకుంటాం. సీఎం కేసీఆర్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటాం.

**- షేఖ్ ఖలీం, రైతు, నీలా గ్రామం**

## రాత్రిపూట కావలి తప్పింది..

ప్రభుత్వం రైతులకు ఇస్తున్న 24గంటల ఉచిత కరెంట్ బాగున్నది. గతంలో రైతులు చేన్లపొంటి రాత్రి పూట పోయి నీళ్లు పారించేందుకు గోసపడేవారు. 3గంటల కరెంట్ అంటే ఎందుకది? 10హెచ్‌పీ మోటర్లు పెడితే బోర్లలో, బావుల్లో నీళ్లుంటయా. ప్రస్తుతం రైతులు రంది లేని వ్యవసాయం చేస్తున్నరు. కేసీఆర్ పెట్టుబడికి రైతుబంధు ఇస్తుండు. కరెంట్ మీటర్లు లేవు. 24గంటల కరెంట్ ఇవ్వడంతో రైతులు వారి తీరికున్నప్పుడు పొలాలకు నీళ్లు పారిస్తున్నరు. కరెంట్ లేకుంటే పంటలు పండవు. 3గంటల కరెంట్ ముచ్చటనే వద్దు.

**-షిర్డీ రాజు, రైతు, బోర్గాం రైతు**





## కాంగ్రెస్ వస్తే పాత రోజులే ..

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ పాత రోజులే వస్తాయి. 10హెచ్‌పీ మోటరుతో గంటలో ఎకరం నీరు పారించవచ్చని రేవంత్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. కేసీఆర్ వచ్చాక 24గంటల విద్యుత్ నిరంతరంగా అందుతుండడంతో రైతులు ఎప్పుడు పొలాలకు వెళ్లినా మోటరు వేసుకొని సాగుపనులు చేసుకునే అవకాశం ఉన్నది. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుల పరిస్థితి ఎలా ఉంటుందోనని భయం పుట్టుకొస్తున్నది. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే రైతులకు మేలు జరుగుతుంది.

**- రాజయ్య, రైతు, వీరన్నగట్టు గ్రామం, రెంజల్**

